క్లుప్తంగా

డాక్టర్ నల్ల జాన్‌కు సన్మానం



జనగామ: జిల్లా కేంద్రంలోని ధర్మకంచ బేతేలు బాప్టిస్ట్ చర్చిలో గత కొన్నేళ్ల నుంచి క్రీస్తుని ఆరాధిస్తూ ఏసుప్రభువు సేవలందిస్తున్న డాక్టర్ నల్ల జాన్‌ను ఆదివారం ఘనంగా సన్మానించారు. నల్లజాన్ గత 50 ఏళ్ల నుంచి దేవుని సేవకు అంకితమై చర్చితో పాటు వివిధ రాష్ట్రాల్లో తన సేవలను కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. సంఘం పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

ఎంపీని కలిసిన మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్



బచ్చన్నపేట : ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని సిద్దిపేట జిల్లా చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నల్లనాగుల శ్వేత, వైస్ చైర్మన్ కామిడి జీవన్‌రెడ్డిలు ఆదివారం కలిశారు. ఎంపీని కలిసి త్వరలో చేయనున్న ప్రమాణ స్వీకారానికి ఎంపీని ఆహ్వానించారు. అలాగే పలువురు ప్రముఖులను కూడా కలిశారు. వీరి వెంట మార్కెట్ కమిటీ సభ్యులు ఉన్నారు.

వెంకన్నను దర్శించుకున్న ఆలయ శాశ్వత దాత



చిల్పూరు: చిల్పూరు ఆలయ మాజీ ధర్మకర్త, శాశ్వత దాత సంగోజు మోహనాచారి ఆదివారం బుగులు వెంకన్న దర్శనం కోసం ఆలయానికి వచ్చి మొక్కులు సమర్పించారు. ఆలయ ఈఓ లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో అర్చకులు రవీందర్‌శర్మ, రంగాచార్యులు ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వచనాలతో పాటు స్వామివారి శ్వేతవస్త్రాలు, ప్రసాదం అందజేశారు.

అభినందనల వెల్లువ



బచ్చన్నపేట : టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి మొగుళ్ల రాజిరెడ్డి పుట్టినరోజు వేడుకలను ఆదివారం చేర్యాలలో నిర్వహించారు. మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకుల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా ఆయనను పూలమాలలతో సత్కరించి, శాలువా కప్పి సన్మానించి కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. మాజీ సర్పంచ్ గిద్దెల రమేష్, మాజీ ఎంపీపీ అరుగొండ పరుశరాములు, కిసాన్ రాష్ట్ర కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్, పట్టణ యూత్ అధ్యక్షుడు నాగరాజు, నరేశ్, అఖిల్‌మాల పాల్గొన్నారు.

పేదింటి ఆడపడుచుకు పుస్తెమట్టెలు అందజేత



చిల్పూరు: పేదింటి ఆడపడుచుకు చిల్పూరు ఆలయ శాశ్వతదాత పొట్లపల్లి శ్రీధర్‌రావు పుస్తెలు, మట్టెలు, గాజులు అందజేయడంతో పాటు వివా హాన్ని దగ్గరుండి జరిపించారు. మండలంలోని పల్ల గుట్ట గ్రామానికి చెందిన బొట్టు రాజయ్య అనా రోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కూతురు ఝాన్సీకి చిల్పూరు ఆలయంలో పనిచేస్తున్న గాదె శేఖర్‌తో పెళ్లి కుదిరింది. ఝాన్సీది పేద కుటుంబం కావడంతో ఆదివారం ఆలయంలో నిర్వహించిన వివాహానికి హాజరై ఆలయ ఈఓ లక్ష్మీప్రసన్నతో కలిసి పుస్తెలు, మట్టెలు, గాజులు అందజేశారు. అర్చకులు రవీందర్‌శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచా ర్యుల మంత్రాల నడుమ కల్యాణం జరిపించారు.

ఆర్థికసాయం

వేలేరు : మండలంలోని మల్లికుదుర్ల గ్రామానికి చెందిన మనిరేష్‌రెడ్డి అనే విద్యార్థి ఎంసెట్‌లో ర్యాంక్ సాధించి వరంగల్ కిట్స్ కళాశాలలో సివిల్ ఇంజనిరింగ్‌లో సీటు సాధించాడు. ఫీజు చెల్లించేందుకు ఇబ్బంది పడుతుడటంతో మల్లికుదుర్ల మాజీ సర్పంచ్ గొదెల రాజిరెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆర్థికంగా చేయూతనిచ్చారు. ఆదివారం కొంత ఆర్థికసాయం అందించారు.

ఆధ్యాత్మిక చింతనతోనే శాంతి సమాజం

- కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరాజేందర్‌రెడ్డి



దేవరుప్పల : గురుపౌర్ణమి పూజలో పాల్గొన్న ఝాన్సీరెడ్డి, తదితరులు

దేవరుప్పుల : ఆయా మతాలకు అనుగుణంగా కొలిచే ఆధ్యాత్మిక చింతనతోనే శాంతి సమాజం వర్ధిల్లుతుందని కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరాజేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కామారెడ్డిగూడెం వాసవీమాతా కన్యకాపరమేశ్వరీ ఆలయంలో శ్రీ చండీపరమేశ్వరీ పీఠాధిపతి డాక్టర్ అవసరాల ప్రసాద్‌శర్మ ఆధ్వర్యంలో గురుపౌర్ణమిని పురస్కరించుకొని నిత్యం వారాహి అమ్మవారికి అభిషేకం, అర్చనలు చేశారు. మహావిద్యా యాగం వారాహి మూలమంత్ర హోమ యజ్ఞంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ నిత్య ఆరాధనలతో మనుషుల్లో పరివర్తన పొందిన కుటుంబంతో పాటు సమాజ ప్రయోజకులుగా తీర్చిదిద్దబడుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇటీవల ఢిల్లీలో జ్యోతిష్య పురస్కారం అందుకున్న ప్రసాద్‌శర్మ–సత్యవాణి దంపతులను ఝాన్సీరెడ్డి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, కామారెడ్డిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు ఓడపల్లి పుల్లయ్య, రవీందర్, జిల్లా కార్యదర్శులు కాసారపు ధర్మారెడ్డి, తోటకూరి పాండుకృష్ణ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఇనుముల నాగరాజు, మండల అనిల్‌కుమార్, సాత్విక్‌పటేల్, వాసవీక్లబ్, ఆర్యవైశ్యసంఘ ప్రతినిధి గజ్జి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

నర్మెట : వ్యాసపూర్ణిమ, గురుపూర్ణిమను పురస్కరించుకొని మండలంలోని పలు ఆలయాల్లో ఆదివారం భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. స్థానిక పంచ ఆలయాల ఆవరణలోని సాయిబాబా మందిరంలో ఘనంగా పూజలు నిర్వహించారు. అర్చనలు, గోత్రనామ పూజలు, పలు రకాల పత్రులను, పండ్లతో నైవేద్యాలను సమర్పించారు. పలువురు భక్తులు పాల్గొని ప్రయాగ నాగభూషణ శర్మ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలను తీసుకున్నారు.



నర్మెటలో పూజలు చేస్తున్న భక్తులు



హనుమాన్ ఆలయంలో పూజలు చేస్తున్న అర్చకులు

హనుమాన్ దేవాలయంలో పూజలు

మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో గురుపూర్ణిమను పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం చుంచనకోట పీటర్ నిర్వాహకులు దేశపతి లలితామతి శర్మ ధర్మపత్ని లలితమ్మ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ వేడుకలు నిర్వహించారు. అనంతరం అన్నదాన చేపట్టారు.రాజేశ్వర్ శర్మ,నాగభూషణ శర్మ, సతీష్‌శర్మ, అంజ య్య, సత్యనారాయణ, లక్ష్మయ్య, మధు, రామకృష్ణ, మహేశ్వరం మురళి, రాజు పలువురు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి తోడ్పాటు అందించేలా పాటుపడాలి

దేవరుప్పుల : ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కార దిశలో ప్రభుత్వానికి తోడ్పాటు అందించేలా ఎన్ఎస్‌యూఐ పాటుపడాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడిగా మండలంలోని కామారెడ్డిగూడెంకు చెందిన కొంగరి ఉపేందర్‌ను నియమించగా కాంగ్రెస్ ఆమె నియమాకపు పత్రాన్ని అందించారు. శనివారం మండల కేంద్రానికి వచ్చిన ఆమె మాట్లాడుతూ ప్రతి రాజకీయ పార్టీకీ పునాదులైన విద్యార్థి, యువజన సంఘాల క్రియాశీలకపాత్ర కీలకమన్నారు.కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, జిల్లా కార్యదర్శులు ధర్మారెడ్డి, పాండు, నాగరాజు, రవి, పూర్ణ, అనిల్, పుల్లయ్య, అశోక్, ప్రదీప్, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

కాలుష్య నివారణకు.. ఎలక్ట్రికల్ వాహనాలు

పాలకుర్తి టౌన్: కాలుష్యరహిత సమాజాన్ని నిర్మించేందు ప్రతీ ఒక్కరు ఎలక్ట్రికల్ వాహనాలను వాడాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఎలక్ట్రికల్ ద్విచక్ర వాహనాల షోరూంను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ప్రజలు పెట్రోల్, డీజిల్ వాహనాలతో ప్రజలు ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమాస్వామి, మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, కొండపల్లి పవన్ తదితరులు పాల్గొన్నారు.



ఉపేందర్‌కు నియామకపు పత్రాన్ని అందజేస్తున్న ఝాన్సీరెడ్డి

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోండి

రఘునాథపల్లి/బచ్చన్నపేట: నూతనంగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారులు కాకి శ్రీనివాస్‌రెడ్డి, విద్యాకర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024 జూన్ 28 లోపు ధరణి పోర్టల్ ద్వారా పట్టాపాస్ పుస్తకాలు పొందిన రైతులు అర్హులన్నారు. 14 ఆగస్టు 1965 నుంచి, 14 ఆగస్టు 2008 మధ్యలో జన్మించిన 18 నుంచి 59 ఏళ్ల మధ్య వయసు ఉన్న వారు అర్హులన్నారు. పాస్‌బుక్, ఆధార్, జిరాక్స్, నామిని ఆధార్ కార్డు జిరాక్స్‌లతో సంబంధిత ఏఈఓలను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. రైతు బీమాలో తప్పుల సవరణకు ఆగస్టు 30 వరకు అవకాశం ఉందని, ఇది వరకు దరఖాస్తు చేసుకున్న రైతులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని ఏఓ పేర్కొన్నారు.

విద్యుదాఘాతంతో దుక్కిటెద్దు మృతి

చిల్పూరు: మండలంలోని నష్కల్ గ్రామంలో ఆదివారం సాయంత్రం గుర్రాల రాజుకు చెందిన దుక్కిటెద్దు విద్యుదాఘాతానికి గురై మృతి చెందింది. రోజు మాదిరిగానే ఆదివారం సాయంత్రం రాజు దుక్కిటెద్దులను మేతకు వదిలాడు. ఒక ఎద్దు మేసుకుంటూ ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్ వైరుకు తాకడంతో విద్యుదాఘాతానికి గురైంది. పక్కనున్న రైతులు హుటాహుటిన వచ్చి ట్రాన్స్‌కో వారికి సమాచారం ఇవ్వగా విద్యుత్ బంద్ చేసే క్రమంలో మృతి చెంది కనిపించింది. విషయం తెలియగానే మాజీ సర్పంచ్ స్వప్నవెంకటేష్, ఎంపీటీసీ శిరీషసురేష్, బీజేపీ మండల అధ్యక్షుడు గంటి ఉపేందర్, రాజులు చేరుకుని బాధిత రైతును పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొలాల్లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కంచె ఏర్పాటు చేస్తే ఇలాంటి సంఘటనలు పునరావృతం కావని అధికారులను కోరారు.



చిల్పూరు : మృతి చెందిన ఎద్దు వద్ద రోదిస్తున్న బాధిత రైతు

మాదాపురంలో ఆవు..

దేవరుప్పుల : ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో ఆవు మృత్యువాత పడిన సంఘటన శనివారం చోటు చేసుకుందని గ్రామస్తులు తెలిపారు. మండలంలోని మాదాపురం గ్రామానికి చెందిన పంజాల ప్రసాద్ తన వ్యవసాయ బీడు భూమిలో ఆవును మేతకోసం తాడు కట్టి వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యాడు. ఈలోపు ఆవు తాడు తెంపుకొని పరిసరాల ప్రాంతాల్లో మేత కోసం సంచరిస్తుండగా విద్యుత్‌వైరు తాకి షాక్‌తో అక్కడికక్కడే మృతి చెందింది. సుమారు రూ.లక్ష నష్టం వాటిల్లినట్టు బాధితుడు వాపోయాడు.

పార్టీ బలోపేతానికి కార్యకర్తలు పాటుపడాలి



జఫర్‌గఢ్: గ్రామ స్థాయిలో బీజేపీని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలు అంకితభావంతో పాటుపడాలని బీజేపీ మండల అధ్యక్షుడు కోరుకొప్పుల నాగేష్‌గౌడ్, పార్టీ జిల్లా నాయకులు ఎండీ.వలీపాషా కోరారు. మండలంలోని తమ్మడపల్లి (జి)లో పార్టీ కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో మోసపూరిత వాగ్దానాలతో కాంగ్రెస్ అధికారంలోకి రావడం జరిగిందన్నారు. అనంతరం బీజేవైఎం మండల ఉపాధ్యక్షులుగా గిరాగోని గణేష్‌గౌడ్, జిలుకర సాయికుమార్, ప్రధాన కార్యదర్శిగా గొలుసుల లింగన్నను నియమించారు. సమావేశంలో పార్టీ నాయకులు పందిబోయిన రాజు, రాపర్తి వినయ్, తాళ్లపల్లి సురేష్‌గౌడ్, సింగారపు లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతా లోపంతో డ్రెయినేజీ నిర్మాణం



రోడ్డుపైకి వస్తున్న డ్రైయినేజీ నీటిని చూపిస్తున్న శ్రీనివాస్‌గౌడ్

చిల్పూరు: మండలంలోని పల్లగుట్టలో డ్రెయినేజీ నిర్మాణ పనులను నాణ్యతా లోపంతో నిర్మించారని బీజేపీ అనుబంధ సంస్థ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు బాల్నె శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం కూలిపోయిన డ్రెయినేజీ వద్ద ఆయన మాట్లాడుతూ ఇటీవల కాంట్రాక్టరు డ్రెయినేజీ పనులు చేపట్టగా సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంతో నాణ్యతా లోపంతో నిర్మాణం చేశా డన్నారు. అది రెండురోజులకే కూలిపోగా తిరిగి అతుకులతో పనులు చేశాడు. ఇలా నాలుగుసార్లు కూలిపోగా వదిలేశాడు. ప్రస్తుతం ఎక్కడి మురుగునీరు అక్కడే నిల్వడంతో సమీపంలో ఉన్న ప్రజలు దుర్గంధానికి తోడు దోమలతో ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయంపై గ్రామపంచాయతీలో పలుమార్లు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా అక్కడ నీరు నిల్వకుండా చేయని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

జర్నలిస్టులకు సన్మానం

బచ్చన్నపేట : గురుపౌర్ణమిని పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలోని దుర్గామాత ఆలయంలో ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో సహచర జర్నలిస్టులను క్లబ్ ఘనంగా సన్మానించింది. క్లబ్ అధ్యక్షుడు తేలుకంటి మురళి, గౌరవ అధ్యక్షుడు ముసిని వీరాగౌడ్‌ల ఆధ్వర్యంలో అమ్మవారికి పూజలు చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ క్లబ్ సభ్యులంతా సంఘటితంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం తరపున వచ్చే సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అందించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇళ్ల స్థలాలు మంజూరు చేయిస్తామని మాట ఇచ్చారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు గన్నెపల్లి కర్ణాకర్, మేకల శ్రీనివాస్‌రెడ్డి, రెడ్డెబోయిన హరికుమార్, శ్రీనివాస్, మల్లేశం, సంతోష్, బాల్‌నర్సయ్య, తిరుమల్‌రెడ్డి, బాలసిద్ధులు, భాస్కర్, పలువురు పాల్గొన్నారు.

ఘనంగా ఖర్గే జన్మదిన వేడుకలు

కొడకండ్ల : ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలను ఆదివారం మండలకేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఎన్ఎస్‌యూఐ పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు దేశగాని హరగోపాల్‌గౌడ్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హరగోపాల్‌గౌడ్ మాట్లాడుతూ దేశంలో వివిధ పార్టీలను ఏకం చేసి ఏకతాటిపై తెచ్చి దేశంలో బలమైన ప్రతిపక్షాన్ని తీసుకొచ్చిన ఘనత ఖర్గేకు దక్కుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి షేక్ అబ్దుల్లా, నాయకులు రవీందర్, గిరగాని క్రాంతికుమార్‌గౌడ్, గుంటుక శ్రీకాంత్, వెంకన్న, రవిందర్, వీర్యానాయక్, సతీష్‌గౌడ్, శ్రీకాంత్, నరేష్, అశోక్, వసంత్ తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న హరగోపాల్‌గౌడ్

ఉద్యమకారులను ఆదుకోవాలి

రఘునాథపల్లి: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులను ఆదుకోవాలని ఆ సంఘం ఫోరం జనగామ జిల్లా అధ్యక్షుడు నర్ర సంపత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలంతో పాటు నెలకు రూ.25 వేల పింఛన్ ఇస్తామని కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పెట్టారని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చి ఏడు నెలలైనా అమలు చేయకపోవడం తగదన్నారు. ఉద్యమకారుల హక్కుల సాధనకు ఉద్యమిస్తామని ఆయన పేర్కొన్నారు.

సికింద్రాబాద్ ఎమ్మెల్యేను కలిసిన బీఆర్ఎస్ నేతలు



ఎమ్మెల్యే పద్మారావును సన్మానిస్తున్న శ్రీకాంత్‌గౌడ్

దేవరుప్పుల : సికింద్రాబాద్‌లో లష్కర్ మహంకాళి బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని సికింద్రాబాద్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి పద్మారావుగౌడ్‌ను బీఆర్ఎస్ జనగామ జిల్లా నాయకుడు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ తన బృంద సభ్యులచే ఆదివారం కలిసి ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌గౌడ్ మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే లష్కర్ బోనాల ఉత్సవాల్లో పాల్గొనేందుకు గౌడ సామాజికవర్గ సభ్యులమంతా తరలివెళ్లినట్లు తెలిపాడు.

గుడిసెవాసులకు పట్టాలు ఇప్పించాలి



ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు వినతిపత్రాన్ని ఇస్తున్న సీపీఎం నాయకులు

బచ్చన్నపేట : మండలంలోని గోపాల్‌నగర్‌లో 174 సర్వేనంబర్ ప్రభుత్వ భూమిలో గుడిసెలను వేసుకున్న వారికి పట్టాలు ఇప్పించాలని సీపీఎం మండల ఇన్‌చార్జ్ సుంచు విజేందర్ అన్నారు. ఆదివారం సిద్దిపేట జిల్లా చేర్యాలకు వచ్చిన పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఇందుకు ఎమ్మెల్సీ మల్లన్న సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఎమ్మెల్సీని కలిసిన వారిలో మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, నాయకులు రామగళ్ల అశోక్, పర్వతం నర్సింహులు, కడకంచి బాల్‌రాజు, చింతల కర్ణాకర్, సమ్మయ్య, కనుకయ్య ఉన్నారు.

జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి

బచ్చన్నపేటలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని, కొడవటూర్‌లోని సిద్దులగుట్టను ప్రభుత్వపరంగా అభివృద్ధి చేయాలని అందుకు గాను నిధులను విడుదల చేయించాలని తీన్మార్ మల్లన్న టీం జిల్లా కోఆర్డినేటర్ తువ్వతి శ్రీనివాస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు వినతిపత్రాన్ని అందించారు. జిల్లా అధ్యక్షుడు మంద దిలీప్, చిర్ర వీరస్వామి, గండి ప్రవీణ్, ఆత్మకూరి సునీల్‌కుమార్, యాకన్న కలిసిన వారిలో ఉన్నారు.

ఎమ్మెల్సీ కలిసిన నాయకులు

బచ్చన్నపేట : పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను మండలానికి చెందిన పలువురు నా యకులు కలిసి శాలువాలతో సన్మానించారు. ఆదివారం సిద్దిపేట జిల్లా కొమురవెల్లిలో మల్ల న్నను దర్శనం చేసుకొని చేర్యాలకు వచ్చిన ఎమ్మెల్సీ మల్లన్నను కలిసి అభినందించారు. కలిసిన వారిలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాసపేట రవీందర్‌రెడ్డి, నియోజకవర్గ కిసాన్ కోఆర్డినేటర్ జంగిటి నరేశ్, మాజీ సర్పంచ్ గిద్దెల రమేష్, పలువురు నాయకులు ఉన్నారు.

విద్యుత్ సరఫరా లైన్‌తో అప్రమత్తంగా ఉండాలి

- జనగామ సీఐ రఘుపతిరెడ్డి

జనగామ రూరల్ : వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదానికి గురికాకుండా సరఫరా అయ్యే తీగలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జనగామ సీఐ ఎల్. రఘుపతిరెడ్డి సూచించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలతో తడిసిన ప్రతి చోట విద్యుత్ సరఫరా అయ్యే కరెంట్ స్తంభాలు, తీగలు ముట్టుకోరాదన్నారు. విద్యుత్ లైన్ కు తగులుతున్న చెట్లు, కొమ్మలు కనిపిస్తే మీ ఏరియా విద్యుత్ సిబ్బందికి సత్వరమే సమాచారం ఇవ్వాలన్నారు. ప్రతి ఇంట్లో, పాఠశాలలోని స్విచ్‌బోర్డులు, బయటపెట్టిన లైట్లు తడవకుండా చూసుకోవాలన్నారు. కరెంటుకు సంబంధించిన వస్తువులు తడి చేతులతో ముట్టుకోవద్దని, ఉతికిన బట్టలు ఇనుప తీగలపై వేయకూడదన్నారు. విద్యుత్ వైర్లను తాకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీఐ సూచించారు.

వర్షాకాలంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

పాలకుర్తి: వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదానికి గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక ఎస్సై సాయిప్రసన్న కుమార్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ తడిసిన కరెంటు స్తంభాలు, విద్యుత్ లైన్లకు తగిలిన చెట్లు ముట్టుకోరాదని అన్నారు. ఉతికిన బట్టలను విద్యుత్ వైరుపై వేయకూడదని సూచించారు. విద్యుత్ లైన్ కింద సెల్‌ఫోన్ మాట్లాడకూడదని చెప్పారు. ఇంట్లోకి వచ్చే సర్వీస్ వైర్‌ను డ్యామేజీ అయినచో సంబంధిత సిబ్బంది దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు.

బమ్మెరలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

పాలకుర్తి: మండలంలోని బమ్మెర గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరుపుకున్నారు. 2005–06 సంవత్సరంలో పదో తరగతి పూర్తయి 20 ఏళ్లు గడిచిన సందర్భంగా పాఠశాలలో వారంతా కలిసి అనుభవాలను వివరించుకున్నారు. తమకు పాఠాలు చెప్పిన గురువులను పాదాభివందనం చేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రాంమోహన్, గురువులు వెంకటేశ్వర్లు, శ్యాంసుందర్, పూర్ణ చందర్‌రావు, వేణుగోపాల్, కుమారస్వామి సంపత్‌లు ఉన్నారు. పూర్వవిద్యార్థులు ఏనుగుతల ఉపేందర్, మణికంఠ, భాస్కర్, రాజు, రమేష్, రాజశేఖర్, రాము, రాజశేఖర్, రవీందర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం అందజేత

లింగాలఘణపురం: మండలంలోని జీడికల్ వీరాచల రామచంద్రస్వామి ఆలయ అభివృద్ధికి జీడికల్‌కు చెందిన యుఎస్ఏలో ఉంటున్న శ్రీమాన్ ఆత్తన్ రామాచార్యులు, మంజుల దంపతులు ఆదివారం రూ.2 లక్షలు విరాళం పూజారి భార్గవా చార్యులు, సిబ్బంది భరత్‌కు అందజేశారు. గ్రామానికి చెందిన వీరు యు ఎస్ఏలో ఉద్యోగం చేస్తూ హైదరాబాద్‌లో ఉంటున్న వీరు స్వగ్రామంలోని ఆలయ అభివృద్ధికి తమవంతు చేయూతను అందజేయడంపై పలువురు అభినందించారు.



విరాళం అందజేస్తున్న రామాచార్యులు

శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలి

దేవరుప్పుల : రాజకీయాలకతీతంగా అన్ని వ ర్గాల ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణకు సహ కరించాలని ఎస్సై ఊర సృజన్‌కుమార్ అన్నా రు. ఆదివారం రాత్రి పోలీస్‌స్టేషన్‌లో ఆయన విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఎస్సై మా ట్లాడుతూ ప్రస్తుత భారీ వర్షాల వల్ల చెరువులు, కుంటలు, వాగు వరద ప్రాంతాలతో పాటు ఇంట్లో, వ్యవసాయ క్షేత్రాల్లో విద్యుత్ సరఫరా లైన్‌ల వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చిన్నారులను బయటతిరగకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత

రఘునాథపల్లి: మండలంలోని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన గొడుగు గోనయ్య (48) ఇటీవల గుండెపోటుతో మరణించాడు. సమాచారం తెలుసుకున్న 1994–95 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి చిన్ననాటి స్నేహితులు ఆదివారం గోవర్ధనగిరికి చేరుకొని బాధితుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారు జమ చేసిన రూ.36 వేలు బాధిత కుటుంబానికి అందించి చే యూతనందించారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ గోనయ్య కుటుంబానికి అండగా ఉంటా మని భరోసా ఇచ్చారు. వారివెంట మంకెన అన్నపురెడ్డి, తాళ్లపల్లి వెంకటస్వామి, బొల్లపల్లి శ్రీని వాస్, గొడుగు రాజు, గొల్లపల్లి శ్రీనివాస్ ఉన్నారు.



బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు